www.aksharamtelugudaily.com

సుఖల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

గురువారం 19, సెప్టెంబర్ 2024 పేజీలు : 2

# భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

**మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్షరం న్యూస్ : మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ భద్రాచలం విచ్చేసి శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం భద్రాచలంలోని పలు సమస్యలపై అధికారులతో మాట్లాడారు. భద్రాచలం రామాలయ అభివృద్ధి కోసం నిధులు విడుదల చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం జీవో విడుదల చేసింది అని,భద్రాచలం మిగతా2 లో..



# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**సిబ్బంది కొరత, అవసరాలు దశలవారీగా తీరుస్తాం కలెక్టర్ జితేష్ వీ పాటిల్**

2లో..

భద్రాచలం ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు వారితో మర్యాద పూర్వకంగా మెలగాలని కలెక్టర్ జితేష్ వీ పాటిల్ అన్నారు. బుధవారం ఆయన ఏరియా ఆస్పత్రికిని సందర్శించి వార్డుల్లో కలియ తిరిగారు. అనంతరం సిబ్బందితో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలంలో ఉన్న ఏరియాఆస్పత్రికి మూడు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున రోగులు వస్తుంటారని, వారికి సకాలంలో వైద్య సేవలు అందించాలని తెలిపారు. వైద్యులంటే దేవుళ్ల తో సమానం అని, రోగుల పట్ల నిర్లక్ష్య దోరణి ప్రదర్శించకుండా స్నేహపూర్వకంగా, మర్యాదగా మెలగాలని చెప్పారు. ఈ సందర్భంగా సిబ్బంది కొరత, తదితరలాపై ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. రామకృష్ణ అడగా, ఇప్పటికే ఇద్దరు గైనకాలజిస్టులు, మత్తు డాక్టర్ ను నియమించామని, మరి కొంతమంది వైద్యులతో పాటు సిబ్బంది కొరత ఉన్నందున దశలవారీగా నియమిస్తామని చెప్పారు. వీటితో పాటు ఇతర అవసరాలు కూడా తన దృష్టిలో ఉన్నాయని, వాటిపై కూడా దృష్టి సారించి త్వరలోనే వాటి ఏర్పాటు కృషి చేయనున్నట్లు చెప్పారు. అంతకుముందు బూర్గంపాడు లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించి హెల్త్ సెంటర్లో ఉన్న రోగులను పరీక్షించి అందుచున్న వైద్య సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు.

■ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం/ అక్షరం న్యూస్

## చిన్నారుల సహాయ స్ఫూర్తి
# ప్రశంసనీయం

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- నా ఖమ్మం కోసం నేను అనే నినాదంతో సమతా సూపర్ జెమ్స్ స్కూల్ విద్యార్థులు సేకరించిన 35 వేల విరాళం అందజేత
- చిన్నతనం నుంచే పిల్లలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలి: జిల్లా కలెక్టర్



**ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్):** చిన్నతనం నుంచి ఇతరులకు సహాయం చేయాలనే మంచి హృదయంతో ఖమ్మం వరద బాధితుల కోసం చిన్నారులు చూపించిన సహాయ స్ఫూర్తి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కొనియాడారు. వరద బాధితుల సహాయార్థం జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు నా ఖమ్మం కోసం నేను అనే నినాదంతో కొణిజెర్లకు చెందిన సమతా సూపర్ జెమ్స్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు సేకరించిన 35 వేల రూపాయల విరాళాన్ని మిగతా2 లో..

## గ్రామీణ ఓటర్ల జాబితా రూపకల్పనకు
# సహకరించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
- గ్రామ పంచాయతీ ఎన్నికల ఎలక్టోరోల్ ప్రచురణ షెడ్యూల్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్
- ఈ నెల 28న గ్రామ పంచాయతీల ఫోటో ఎలక్టోరోల్ రోల్స్ తుది పబ్లికేషన్..

2లో..




# భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కులు అందజేత

**ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్):** ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్‌లో భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఆర్. కోటేశ్వరరావు కుటుంబ సభ్యులకు రూ. 7,99,895/- భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు ను అదేవిధంగా సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ మరణించిన కానిస్టేబుల్ టి. బాబు కుటుంబ సభ్యులకు రూ, 7,54,301/- భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కును మిగతా2 లో..



# మెరుగైన వైద్య సేవలు అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణం ప్రభావం వలన డెంగు మలేరియా విష జ్వరాలు ప్రగులుతున్నందున హెల్త్ సెంటర్లో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని, పనిచేస్తున్న సిబ్బంది 24 గంటలు రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని అన్నారు. ఐటీసీ వారు నిర్మించిన టాయిలెట్లను రోగుల కోసం వినియోగించుకోవాలని, హెల్త్ సెంటర్ పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలని, పరిసరాలు అపరిశు భ్రంగా ఉండటం వలన పాములు తేళ్లు సంచరిస్తూ ఉంటాయని అందుకు వైద్య సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే పాములు తేళ్లకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. రోజు రోజుకి ఓపి పెరుగుతున్నందున తప్పనిసరిగా రోగుల యొక్క వివరాలు ఓపి రిజిస్టర్లు నమోదు చేయాలని, జ్వరాల తీవ్రతను బట్టి రోగులకు రక్త పరీక్షలు నిర్వహించి టెస్టింగ్ పంపించాలని, డెంగ్యూ మలేరియా వ్యాధి నిర్ధారణ అయితే ఆ రోగి యొక్క వివరాలు తెలుసుకొని ఆ గ్రామంలోని ప్రజలకు తప్పనిసరిగా మెడికల్ క్యాంపు పెట్టి రక్త పరీక్షలు చేసి సరిపడా మందులు అందజేయాలని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో పనిచేస్తున్న సిబ్బంది యొక్క పనితీరు చాలా బాగుందని, ఇదే విధంగా సమయపాలన పాటించి రోగులకు సరైన వైద్యం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య శాఖ సమన్వయ అధికారి రవిబాబు, బూర్గంపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పర్యవేక్షకుడు ముక్తేశ్వరరావు , వైద్యులు, సిబ్బంది తదితరులున్నారు.



## వైద్యులు వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి..

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**- భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని అకస్మాత్తుగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 18/ అక్షరం న్యూస్ :** ఏజెన్సీ వ్యాప్తంగా విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్యులు వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు వైద్యాన్ని అందుబాటులో ఉంచాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. బుధవారం భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అకస్మాత్తుగా తనిఖీ చేసి వైద్యుల పనితీరుపై నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నారు. నాలుగు రాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో అన్ని వైద్య పరికరాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ స్పష్టం చేశారు. టీ హబ్ ద్వారా డెంగ్యూ వంటి విష జ్వరాల పరీక్ష నిర్వహించి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఇటీవల కాలంలో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల పనితీరుపై పలు విమర్శలు వస్తున్న నేపథ్యంలో వైద్యులు వారి పనితీరును మార్చుకొని సమయపాలన కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వైద్యుల వైద్యుల సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రత్యేకించి మహిళా శిశు వైద్యులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు డి సి హెచ్ ఎస్ రవిబాబు సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణ ఇతర వైద్య బృందం పాల్గొన్నారు.

# గ్రామీణ ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలి



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 18 (అక్షరంన్యూస్):** గ్రామీణ ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గ్రామీణ ఓటర్ల జాబితా రూపకల్పన పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలకు సాధారణ ఎన్నికల నేపథ్యంలో, గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా రూపకల్పనకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, ఈ షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 13న గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా ఓటరు జాబితా సిద్ధం చేసి గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.

డ్రాఫ్ట్ ఓటరు జాబితా లో గల అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదు దరఖాస్తులను సెప్టెంబర్ 21 లోపు సంబంధిత మండలాల ఎంపిడివో లకు లిఖితపూర్వకంగా సమర్పించాలని, సెప్టెంబర్ 26 లోపు అభ్యంతరాలను పరిష్కరించి, సెప్టెంబర్ 28న తుది ఓటరు జాబితా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామీణ ఓటరు జాబితాలో ఉన్న అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదుకు సెప్టెంబర్ 21 వరకు ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు.

ఒక కుటుంబం లోని సభ్యులందరికి ఒకే వార్డులో ఓట్లు ఉండేలా కార్యాచరణ చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ ఓటరు జాబితా పకడ్బందీగా తయారు చేసేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సంపూర్ణ సహకారం అందజేయాలని, ఓటర్ జాబితా రూపకల్పన పై క్షేత్ర స్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సలహాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిపివో ఆశాలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి బుర్ర ఉపేంద్ర, సీపీఐ(ఎం) పార్టీ ప్రతినిధులు ఎన్. వీరబాబు, ఎస్. నవీన్ రెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణప్రసాద్, సీపీఐ పార్టీ ప్రతినిధి తాటి వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎంఎల్) ఆవుల అశోక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల సహాయ స్ఫూర్తి ప్రశంసనీయం



(మొదటి పేజీ తరువాయి)

చెక్ రూపంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిసి అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించిన విద్యార్థుల సహృదయాలను ప్రశంసించారు.

వరద బాధితులకు మనం అందించే సహాయం డబ్బు, వస్తువు రూపంలో వారికి సహాయ పడటమే కాకుండా విపత్కర సమయంలో సమాజంలోని ప్రజలంతా కలిసి మనకు సహాయం చేస్తున్నారనే ఆత్మస్థైర్యం బాధితుల్లో పెరుగుతుందని, వరద బాధితుల సహాయార్థంపై స్కూల్ విద్యార్థులు ఆలోచించడం మంచి విషయమని కలెక్టర్ విద్యార్థులను అభినందించారు. చిన్నతనం నుంచే సమాజం పట్ల అవగాహన కల్పిస్తూ, పిల్లలు సామాజిక కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను అభినందించారు. ఇతరులకు సహాయం చేయాలనే ఉద్దేశం చిన్నప్పటి నుంచే పిల్లలలో మనం నాటాలని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొణతం ఉమాశంకర్, ఉపాధ్యాయులు కంచేటి స్రవంతి, నంజాల సాయి, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కులు అందజేత

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

# భద్రాచల నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

గోదావరి కట్టను ప్రతిష్ట పరిచే విధంగా అధికారులతో కార్యచరణ రూపొందిస్తున్నామని, భద్రాచలం నుండి వెంకటాపురం వరకు రోడ్లను ప్రతిష్టపరిచేందుకు నిధులను విడుదల చేయడం జరిగిందని, అంతేకాకుండా భద్రాచలం స్మశాన వాటిక అభివృద్ధికి కూడా నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం విచ్చేసినప్పుడు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఎంపీగారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో.

మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస రెడ్డి, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాండ్ర నరసింహారావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాస మల్ల రాము, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, భూక్య రంగ,దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ నాయకులు లంక శ్రీనివాస్,దర్శి సాంబశివరావు, ఉబ్బ వేణు, సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు పిలక వెంకటరమణారెడ్డి, బూర్గంపాడు మండల నాయకులు భజన సతీష్, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ్ గాంధీ, మహిళా కాంగ్రెస్ నాయకులు రూప దేవి తదితరులు పాల్గొన్నారు.